# కాంట్రాక్టుల కోసమే రాజగోపాల్‌రెడ్డి ఆరాటం

- కాంగ్రెస్‌కు ఓటేస్తే కారు చీకట్లే
- బీఆర్‌ఎస్‌తోనే మునుగోడులో అభివృద్ధి పరుగులు
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 21: ఉప ఎన్నికల సందర్భంలో రూ.1800 కోట్ల కాంట్రక్టుల కోసం బీజేపీకి అమ్ముడు పోయిన రాజగోపాల్‌రెడ్డి, ఇప్పుడు కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అక్కడి కాంట్రక్టులు దక్కించుకునేందుకు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరాడని బీఆర్‌ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పుట్టపాక, కొత్తగూడెం, జనగాం, వావిళ్లపల్లి, లచ్చమ్మగూడెం గ్రామాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాములని, ప్రజలు పొరపాటున ఆ పార్టీకి ఓటేస్తే రాష్ట్రంలో కారు చీకట్లు అలుముకుంటాయని పేర్కొన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్‌తోనే వెనుకబడ్డ తెలంగాణ రాష్టాన్ని తొమ్మిదేండ్లలోనే అభివృద్ధిలో అగ్ర గామిగా నిలబెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పక్కన పాల్వాయి స్రవంతి

రెడ్డిని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనను మరో మారు ఆశీర్వదించాలని, అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వీరమళ్ల భానుమతీగౌడ్, వైస్ ఎంపీపీ రాజునాయక్, సర్పచుల ఫోరం మండలాధ్యక్షుడు దోనూరి జైపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, సర్పంచులు సామల భాస్కర్, దోనూరి సుశీల, జక్కర్తి పాపయ్య, జెన్నాయికోడె అలివేలు, ఎంపీటీసీలు దోటి జంగయ్య, గడ్డం పెంటమ్మ, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తిరుమలేశ్, బీరయ్య, వనం స్వామి, నాయకులు గడ్డం మురళిధర్‌రెడ్డి, శ్రీరాముల నర్సింహ, గడ్డం నరేశ్, బంటు సైదులు పాల్గొన్నారు.

రాష్ట్రం ఏర్పాడ్డాక 2014లో తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి ప్రారంభమైందన్నారు. ఒక కాంట్రక్టర్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో అభివృద్ధి కుంటుపడిందని, ఆ తర్వాత ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపుతో మళ్లీ నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఎంపీగా ఉండి కూడా మునుగోడు ప్రజల కనీస అవసరలను తీర్చలేక పోయిన రాజగోపాల్

# నేడు చౌటుప్పల్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షో

చౌటుప్పల్, నవంబర్ 21 : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బుధవారం చౌటుప్పల్ పట్టణానికి రానున్నారు. బీఆర్‌ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా రోడ్డు షో నిర్వహించనున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం నుంచి చిన్నకొండూర్ రోడ్డు చౌరస్తా వరకు రోడ్‌షో జరుగనుంది. కేటీఆర్‌కు స్వాగతం పలికి, రోడ్‌షోలో భారీగా పాల్గొనేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు సిద్ధమవుతున్నారు.


హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

## హెలిప్యాడ్ స్థలం పరిశీలన

రోడ్‌షోలో పాల్గొనేందుకు మంత్రి కేటీఆర్ రానున్న దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో గల మధుసూధన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ స్థలాన్ని మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. బీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రోడ్డు షోను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, నాయకులు గిర్కటి నిరంజన్‌గౌడ్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, ముటుకుల్లోజు దయాకరాచారి ఉన్నారు.

# మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి

నాంపల్లి, నవంబర్ 21 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి అన్నారు. గురువారం నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి గాదపాక వేలాద్రి ఆధ్వర్యంలో 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి స్రవంతి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు గాదపాక సైదులు, తిరుమలగిరి గ్రామశాఖ అధ్యక్షుడు పల్లెటి వెంకటయ్య, నాయకులు గాదపాక వెంకటయ్య, గాదపాక రవి, వంగూరు శివ, గాదెపాక రమేశ్, పెద్ద సైదులు, గాదపాక చిన్న సైదులు, గడ్డం గణపతి, జోజి, పెరుమాళ్ల వెంకటయ్య, గాదపాక శ్రవణ్‌కుమార్, మనోజ్, పల్లేటి మహేశ్, ఇరిగి కర్ణాకర్, నాయకులు ఉన్నారు.

# చండూర్‌లో బీజేపీకి షాక్

- బీఆర్‌ఎస్‌లో చేరిన 200 మంది బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు

చండూరు, నవంబర్ 21: చండూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బీజేపీ, బీజేవైఎం ముఖ్య కార్యకర్తలు మంగళవారం కొత్తపాటి సతీశ్, కౌన్సిలర్ గుంటి వెంకటేశం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సుమారు రెండు వందల మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మునుగోడు అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని యువకులు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో జిట్టగోని బాలు, పగిళ్ల శివ, వేముల పవన్, గురిజ శివ, పగిళ్ల పవన్, కల్లెట్ల సురేశ్, రమేశ్, నలపరాజు శంకర్, పోలోజు సురేశ్, సాయి, భూక్యా సైదులు, సురిగి శ్రీధర్, చెరిపల్లి వేణు, తలారి సాయి, పొట్టిపాక నాగరాజు, ముశం రాములు, కంచర్ల కిరణ్, పాలాది అంజయ్య, గజం ఉమేశ్, చెరిపల్లి నాగరాజు, ముశం మల్లిఖార్జున్, ఇడికుడ శేఖర్, ఆడెపోజు సత్యనారాయణ, రాముతో పాటు కార్యకర్తలు ఉన్నారు. దాంతో పాటు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌డీ ఖైరూ వహీద్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, కోడి వెంకన్న, రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్‌రావు, యువజన విభాగం మండలాధ్యక్షుడు ఉజ్జిని అనిల్‌రావు, నాయకులు అన్నెపర్తి యాదగిరి, ఏనుగు వెంకట్‌రెడ్డి, కొత్త అంజిబాబు, రాపోలు జగదీశ్, ఇడికోజు నాగరాజు, రాపోలు వెంకటేశం పాల్గొన్నారు.


కొరటికల్ ఎంపీటీసీ లక్ష్మమ్మాబీరప్పకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

## బీఆర్‌ఎస్‌లోకి కొరటికల్ ఎంపీటీసీ

మునుగోడు : మండంలోని కొరటికల్ ఎంపీటీసీ లక్ష్మమ్మాబీరప్ప, మాజీ ఎంపీటీసీ కనకయ్యతో పాటు వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు, పులిపలుపుల గ్రామానికి చెందిన 10 కుటుంబాలు, మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్, బీజేపీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే కూసుకుంట్ల సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాకప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో బొల్లం రామచంద్రం, సైదులు, భిక్షమయ్య, జగ్గిలి రాములు, బొల్లం వీరేశం, వెంకన్న, మారేశ్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కొరటికల్ సర్పంచ్ వల్లూరి పద్మాలింగయ్య, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం, ఉప సర్పంచ్ ఎల్లంకి యాదగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## సంస్థాన్‌లో 40 కుటుంబాలు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కోతులాపురం, కడీలబావి తండా, నారాయణపురం గ్రామాల్లోని కాంగ్రెస్, బీజేపీకి చెందిన 40 కుటుంబాలు గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవితాసాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం రాత్రి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, సర్పంచ్ సుర్వి యాదయ్య, శ్రీను నాయక్, ఉప సర్పంచ్ చిరగోని పద్మ, గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం చిరంజీవి, లారీ భిక్షం, నాయకులు పల్లె గోవర్ధన్ రెడ్డి, జక్కిడి ధన్వంత్‌రెడ్డి, చిరగోని రమేశ్, పొట్ట నరసింహ, జంగయ్య సైదులు పాల్గొన్నారు

# అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ లోకి వలసలు

- రైతుబంధు సమితి మండల కన్వీనర్ రవీందర్‌రెడ్డి

నాంపల్లి : అభివృద్ధిని చూసే వివిధ పార్టీల వారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని టీపీగౌరారం గ్రామపంచాయతీ 4,5,6వ వార్డు సభ్యులు భూతం అంజమ్మాసురేశ్, జడిగం అశ్వినీ మహేశ్, ధార లక్ష్మమ్మాసుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమ్ము ఈదయ్య, తుంగపాడుకు చెందిన ఆకన మోని శివ మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మాడుపు నర్సింహారావు, నాయకులు కడారి శ్రీశైలంయాదవ్, పోచంరెడ్డి వెంకట్‌రెడ్డి, బేగరి కిరణ్, వట్టికోటి నరేశ్, చిలుకూరి దశరథ, కొమ్ము సైదులు, ఆంజనేయులు పాల్గొన్నారు


వార్డు సభ్యులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రైతుబంధు సమితి మండల కన్వీనర్ రవీందర్ రెడి


మర్రిగూడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి అరుణ, జడ్పీటీసీ సురేందర్‌రెడ్డి

# మునుగోడులో బీఆర్‌ఎస్‌కే గిరిజనుల మద్దతు

- రాష్ట్ర గిరిజన జేఏసీ కన్వీనర్ విజయ్‌నాయక్

మర్రిగూడ, నవంబర్ 21 : బీఆర్‌ఎస్ పాలనలోనే రాష్ట్రంలోని తండాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని, అందుకే గిరిజనులంతా బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్నట్లు రాష్ట్ర గిరిజన తడాఖా జేఏసీ కన్వీనర్ ఆంబోతు విజయ్‌నాయక్ అన్నారు. మంగళవారం రాజపేటతండాలో విలేకరులతో మాట్లాడారు. తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు పరిపాలనా అవకాశం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. దాంతో పాటు తండాలకు అధిక నిధులు అందించి అభివృద్ధి చేశారన్నారు. మునుగోడులో బీఆర్‌ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపులో భాగస్వాములయ్యేందుకే టీడీపీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరనున్నట్లు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కూసుకుంట్లను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- యాదవ, కురుమ సంఘం నాయకులు

మునుగోడు, నవంబర్ 21 : మునుగోడు అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని యాదవ, కురమ సంఘం నాయకులు ప్రకటించారు. మండల కేంద్రంలో మంగళవారం యాదవ, కురమ సంఘం మండల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుల వృత్తులకు జీవం పోసిందని, సబ్బండ వర్గాల ఉపాధి కోసం ఆర్థికంగా చేయూతనందిస్తున్నదని చెప్పారు. ఎమ్మెల్యే కూసుకుట్లను గెలిపించి సీఎం కేసీఆర్‌కు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో యాదవ, కురుమ సంఘం నాయకులు గుండెబోయిన అయోధ్యయాదవ్, ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, మునుగోడు మండలాధ్యక్షుడు బీసం మల్లేశ్, జక్కలి లోకేశ్, విక్రమ్, ఎరసాని సైదులు, శ్రీశైలం, సత్యనారాయణ పాల్గొన్నారు.